పువాటూ 4వకథ

ం– మొగుడి మీదా, అత్తమామల మీదా, ఆడపడుచు మీదా, చావుల
, ఇరుకు ఇళ్ళ మీదా, అన్నిటికీ 'మూల కారణంబైన' దేవుడి మీదా.
ంట్లాడడానికి నాన్నగారు వీళ్ళ ఇల్లు చూసి రాగానే అమ్మతో అన్నారు.
ా, ఆడపడుచూ– ఇంతమందీ కలిసి ఉన్నారు ఆ రెండున్నర గదుల
ే గది ఏముంటుంది? నాకేం నచ్చలేదు" అని.
చెప్తుంటారు. నేను కనుక్కుంటానుండండి" అంది అమ్మ ఆరిందాలాగ.

ి. యిన నెల్లాళ్ళకే మా అమ్మాయి పెళ్ళి ముహూర్తం పెట్టించాం. అదీకాక మా రఘు పెద్ద ఇంటికి మారదామంటున్నాడు. పాత ఇంటాయన హఠాత్తుగా ఖాళీ చేయమనడంతో గతి లేక ఇప్పుడున్న ఇంటికి వచ్చాం కానీ మాకూ వచ్చలేదు ఇది" అంది.

"ఇంకేం మరి!" అంది అమ్మ తపతో.

తనో మొద్దు. తల వూపింది.

చివరికి ఏమయింది?



ఆడపడుచు ఇల్లు వదిలి వెళ్ళలేదు. పెళ్ళి వారం రోజులుండనగా పెళ్ళికొడుకు తాత హరీమన్నాడు. ఏడాది దాకా అశుచి. శుభకార్యాలు జరక్కూడదట. పిచ్చి శాస్త్రాలూ, వీళ్ళూనూ! ఏడాది దాకా ఆడపడుచు ఇక్కడే తిష్ట అన్నమాట!

పెళ్ళి ఆగిపోయిందనగానే అత్తమామలు చిత్రమైన పని చేశారు. అప్పటిదాకా ముందు గది తమిద్దరికీ ఇచ్చారు. మధ్య గదిలో వాళ్ళూ, ఆడపడుచు వనజా పడుకునే వాళ్ళు. వంటింట్లో పడుకోడానికే కాదు, కూచోడానికే సరిగా చోటుండదు.

ఆవేళ వాళ్ళ మంచాలు ముందు గదిలో వేసేసుకున్నారు.

"ఒరేయ్ రఘూ, ఇవాళ్టి నుంచీ మీరూ, వనజా మధ్య గదిలో పడుకోండ్రా" అన్నారు.

ఈయన బుర్ర ఊపారు మారు మాటాడకుండా. తన చురచుర చూపులు పసిగట్టారేమో, వంటింట్లోకి తీసుకెళ్ళి అత్తగారు చెప్పింది–

"మీ మావగారిదంతా దర్జా వద్దు. మూణ్ణెల్ల క్రితం రిటైరయ్యే దాకా ఆఫీసు వాళ్ళిచ్చిన క్వార్టర్సులో ఉండేవాళ్ళంగా. అక్కడ ఆయనకి సెపరేటు బెడ్‌రూముండేది. మీ పెళ్ళయేదాకా ఇక్కడా ఉండేది. మీరు వచ్చి ఉన్న వెల్లాళ్ళూ ఎలాగో ఉగ్గబట్టుకుని ఉన్నారు. వనజ పెళ్ళాగిపోయిందనగానే బెడ్‌రూమ్ కావాలని మారాం మొదలు పెట్టారు. పసిపిల్లాడికంటె అన్యాయం అనుకో" అంది జాణలా.

రేవతి రౌద్రం కళ్ళలో కనబడింది.

"రఘుతో చెప్పి కొత్త ఇంటికి మారిపోదాంలే" అంది లేని జాలి కనబరుస్తూ.

రేవతికి అలక వచ్చి అన్నం మానేసి పెరట్లో కూచుంది. రఘు వచ్చాడు.

"అన్నం తినలేదటగా? అజీర్తి చేసిందా?"

'ఖర్మ! అజీర్తి కూడానూ, ఆకలే తీరటం లేదు'

చేయిపట్టుకు లాక్కుని పక్కన కూచోబెట్టుకుంది. లేవబోయాడతను. 'ఎవరైనా చూస్తారు, నలుగు రూ వస్తూ పోతూ ఉంటారు' అంటూ.

మళ్ళీ లాగింది. "వింటున్నారా? చూశారా? మీ అమ్మ,నాన్నగారి నిర్వాకం!"

"నాన్నగారంతే, ముందునుంచీ ఆయనకంతా ప్రత్యేకంగా కావాలి" అన్నాడు రఘు వివరణ ఇస్తున్నట్టు.

"ఈ వయస్సులో వాళ్ళకు కావల్సి వచ్చింది, కొత్తగా పెళ్ళయిన వాళ్ళం మనకు అక్కర్లేకపోయిందా?"

"ఛ, అదేమిటి అలా అసహ్యంగా మాట్లాడతావు, పెద్దాళ్ళ గురించి".

"మరి వాళ్ళు 'ప్రత్యేకమైన' రూములో ఏం చేస్తున్నారట? కలిసి రామాయణం చదువుతున్నారా? పోన్లెండి చదివేటప్పుడైనా ఒకర్నొకరు కౌగలించుకుని చదువుతుంటారు. మనకా భాగ్యమూ లేదు."

రఘు ఎర్రగా చూసి ఏమీ మాట్లాడకుండా ఊరుకున్నాడు.

"మనం పెద్ద ఇంటికి మారుతున్నామని మీ అమ్మగారన్నారు...?" అంది ప్రశ్నార్థకంగా.

"నా జీతంలో ఇంతకంటే పెద్ద ఇల్లు ఏమొస్తుంది?"

"పోనీ నేనూ ఉద్యోగం చెయ్యనా?"

"రేవతీ, ఆడవాళ్ళు బయటకు వెళ్ళి ఉద్యోగం చేయడం మా ఇంటా, వంటా లేదు" రౌద్రంగా అన్నాడతను.

"మరి మన సమస్య తీరేదెలా?"

"ఒక్క ఏడాది ఓపిక పడితే సరి. వనజ వెళ్ళిపోతుంది."

"ఏడాదే, అయ్యబాబోయ్".

"అప్పుడే ఒక వారం అయిపోయింది కూడా. మొగుడూ పెళ్ళాలు వేరేవేరే ఊళ్ళలో ఉద్యోగం చేసినప్పుడు ఏం చేస్తున్నారు? మొగుడూ టూరింగు జాబు చేస్తుంటే భార్యలు ఓర్చుకోవటం లేదూ? నువ్వూ అలాగే ఓర్చుకో."

"మీరలాగ ఓర్చగలరా?"

"ఓ"

"అవకాశం ఉండి కూడా అలా ఓర్చుకునే వాళ్ళంటే నాకసహ్యం" అంటూ లేచి వెళ్ళిపోయింది రేవతి.

వెల్లాళ్ళుపోయేక ఈశాన్యం వైపు వాటాలో ఓ రూము అద్దెకొచ్చింది. అదీ ఇలాటి వాటాయే. ఓ స్టూడెంటు కుర్రాడు ఓ రూము, కిచెన్ తనుంచుకొని ఒకటి అద్దెకిస్తానన్నాడు.

"అద్దె ఎక్కువ కాదుగా. తీసుకొందాం" అంది రేవతి.

"వేరే కాపురం పెట్టామని ఊళ్ళోవాళ్ళు అనుకుంటారు"

"అనుకోనివ్వండి"

"నీకు ఓ మర్యాదా, మంచీ, పెద్దల మీద గౌరవం ఏమీలేవు" అని తిట్టాడు. రేవతి మనసు కష్టపెట్టుకుంది.

'ఏవిటీ ఈయన ఉద్దేశ్యం? తనకేమైనా మద పిచ్చి అనుకొన్నాడా? ఈ వెల్లాళ్ళలో అత్తగారూ, మావగారూ ఒకరోజు కూడా గది తమకోసం వదలలేదు. ఏ శుక్రవారం రాత్రో వనజను తీసుకుని గుడికైనా వెళ్ళలేదు. ఒక్క అరగంట సేపు వెళ్ళినా సరిపోయేది. వెల్లాళ్ళగా ఉపవాసమే'.

అయినా ఈయనిలా మాట్లాడుతున్నారంటే ఈయన మొగాడేనా అని. అసలు మనిషేనా? తను చీరలడిగిందా? నగలడిగిందా? కోరరాని కోర్కె ఏమైనా కోరిందా? మొగడి పొందు కోరితే అదీ తప్పేనా? ఇలాటి వాడు పెళ్ళి చేసుకోవడం ఎందుకు? తల్లిదండ్రులు ఈ వయసులోనూ కులుకుతున్నారే! చూసైనా బుద్ధి తెచ్చుకోవద్దా? ఇలాటి వాడికి పెళ్ళాంగా ఉండడం కంటె ఏ కూలి వాడికో, రిక్షావాడికో పెళ్ళామైతే మంచిది. తాగొచ్చినప్పుడు తన్నినా తక్కిన వేళల్లో పక్కకు లాక్కుంటాడు.

వనజకీ ఈయన పోలికే వచ్చిందేమో. తనక్కాబోయే భర్త భాస్కర్ గురించి ఒక్కసారి కూడా పైకనలేదు. అనుకొందో లేదో. కన్నెపిల్లలు కలలుగంటారు. కొంతమంది పిల్లలు కూడా కంటారు. పిల్లలు కాదు కదా ఈ మొద్దు ముద్దు కూడా పెట్టుకోనిచ్చిందో లేదో భాస్కర్ వచ్చినప్పుడు!

అతను స్ఫురద్రూపి. అందగాడు. పాలుగారే బుగ్గలు. ముద్దొచ్చేటట్టుంటాడు. పెద్ద ఛాతీ. తల దాచుకో బుద్దేస్తుంది. ఈయనలా ఈసురోమని ఉండడు. భార్యను ఎక్కడికైనా ఎత్తుకుని తీసుకుపోయేట్టుంటాడు. కాబోయే భార్యంటే ఆపేక్షకొద్దీ వనజని చూద్దామని బరోడా నుంచి సెలవు పెట్టి వచ్చాడు.

ఆ మధ్యాహ్నం అతనొచ్చేసరికి అత్తగారూ, మావగారూ డాక్టరు దగ్గరకు వెళ్ళారు. రఘు ఆఫీసుకెళ్ళాడు. ఉన్నది వనజా, రేవతే.

"వేరే ఎవరూ ఉండరన్న ఉద్దేశ్యంతో వచ్చినట్టు



న్నారు పాపం" అంది రేవతి అతన్ని ఉడికిస్తూ.

"అబ్బే, అదేం లేదండీ" అంటూ మెలికలు తిరిగాడు భాస్కర్.

"ఉద్దేశ్యం ఉండడం మంచిదేలెండి. మనసులు కలిస్తే అంతకంటే కావాల్సిందేముంది?" అని వనజను పక్కకు పిలిచి, "ఇదిగో వనజా, మీ ఇద్దరూ ముందు గదిలో తలుపేసుకు కూచోండి. నేను వంటింట్లోకి వెళ్ళి ఉప్మా, కాఫీ తయారుచేసి ఇరవై నిమిషాల తర్వాత వస్తాను" అంది.

"వద్దు బాబూ. నేను ఉప్మా చేస్తా" అందా 'తెలివితక్కువ దద్దమ్మ'. "నీ మొహం" అని అతనెదురుగుండా కూలేసి వచ్చింది.

ఇరవై నిమిషాల తర్వాత వెళితే అతని ముఖం మాడి వుంది.

"ఏమయింది?"

"ఏమీ అవ్వలేదు" అన్నాడు కాస్త కసిగా.

"చిన్నపిల్ల. తెలీదు. చీర కొనిపెడతామ రమ్మ నమని రేపు షాపింగుకి తీసుకెళ్ళి భయం పోగొట్టండి– ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు సరదాలు?"

"థాంక్సండీ!"

మర్నాడు టెస్టుల కోసం అత్తగారూ, మావగారూ రోజంతా ఇంట్లో లేరు. రఘుని బలవంతపెట్టి లీవు వేయించింది రేవతి– వనజ బజారుకెళ్ళిన టైము సద్వినియోగం చేసుకోడానికి. గునుస్తూనే ఒప్పుకున్నాడు. వనజను బజారుకి ఒప్పించడం ఇంకా కష్టమైంది.

'మధ్యాహ్నం వనజ, భాస్కర్ బజారుకెళ్ళగానే ఒక్క గంతు వేసి భర్త చెంతకు చేరతాడమకుంది రేవతి. లేదు. కిటికీలోంచి బయటకు చూస్తూ మంచున్నాడు. తనే వెళ్ళి నడుం కౌగలించుకుని వీపుమీద తలవాల్చి "హమ్మయ్య" అంది.

అతనీమె వైపు తిరిగి, "అయితే వాళ్ళిద్దరూ వెళ్ళడం పక్కింటి వాళ్ళెవరూ చూడలేదంటావా?" అన్నాడు.

"అదా? చూస్తే ఏం పోయింది?"

"అలా అంటావేమిటి? మన కుటుంబం పరువు...!"

"ఇప్పుడాలోచించాల్సింది పరువు గురించి"

ఏదో గొణుక్కుంటున్నాడు. ఈడ్చుకెళ్ళాల్సి వచ్చింది. పడి ముద్దులాడింది. చలనం లేదు– ఎలాటిదీ.

"పంపకుండా ఉండాల్సిందేమో. అతను వనజను పాడు చేసేస్తాడేమో..."

"ఆ పని మీరిక్కడ చేయండి ముందు"

"నీ గోల నీది. అంతా అయ్యేక దాన్ని 'నీవి లాటిదానివి, ఇంకా ఎంతమందితో తిరిగావో పెళ్ళి చేసుకోను' పొమ్మంటే?"

"పెళ్ళయి నేనేం బావుకొంటున్నాను గనుక?"

'నా బాధ భరించలేక దగ్గరకు తీసుకున్నారు. ఏదో ఓ పని అయిందన్నట్టు కానిచ్చేరు' అనిపించింది రేవతి ఆఖర్న.

వనజ తిరిగొచ్చింది. ఏమయిందని అడిగింది రేవతి. "రోడ్డు దాటిస్తూ జాగ్రత్త కోసమన్నట్టు



చెయ్యి పట్టుకోబోయేడు. చివర మాత్రం అంటు కోనిచ్చాను" అంది వనజ.

"ఏ వైపు చివర?"

అర్థం కాలేదు. వెర్రి చూపు చూసింది. 'దీన్ని కట్టుకుని ఎవడు సుఖపడతాడు?' అనుకొంది రేవతి.

'మరుసటి రోజు భాస్కర్ వచ్చాడు. 'ఈ ప్రయాణం అంతా దండగైంద'న్నాడు. తను వచ్చి చెప్పింది– మూడు నెలల తర్వాత మళ్ళీ వచ్చేసరికి వనజను సిద్ధం చేస్తానని.

వనజకు రుచి చూపిస్తేనే తనకు మంచిది. పెళ్ళయిన వాళ్ళ బాధ గురించి– తెలుస్తుంది రాత్రుళ్ళు పెరట్లోకి పోయి కూచోడమో, లేక పోతే ఫ్రెండ్స్‌తో సెకండ్ షో సినిమాకెళ్ళడమో, బంధువుల ఇంటికెళ్ళడమో ఏదో ఒకటి చేస్తుంది. ఇప్పడలాటి ఆలోచన ఆమెకు తట్టనే తట్టదు. సూటిగా చెప్పినా గ్రహించుకోదు.

ఓసారి అత్తగారు ఊరెళ్ళింది. మామగారు ఒంట్లో బాగోలేదని ఉండిపోయారు. ఆ రాత్రికి ఆయన్ని మధ్య గదిలో పడుకోమని చెప్పింది రేవతి.

"ఒక రోజుకి ఇవతలికి వచ్చి పడుకోమంటే దీని కోసమే అనుకోరూ వాన్నగారు" అన్నాడు రఘు.

"అనుకోనివ్వండి. ఆయనకీ ఇలాటి అవసరాలు పడే వుంటాయిగా"

"మళ్ళీ మొదలెట్టావ్ వెధవ్వాగుడు..."

"పోన్లే గొడవెందుకు గానీ పాయంగా వనజ ఆయన గదిలో పడుకుంటుందని చెప్పండి."

మునలాయన వద్దనేశాడు. ఇన్‌ఫెక్షన్ వస్తుందిట వనజకి. రేవతి శాపనార్థాలు పెట్టంది మనసులోనే. మర్నాడే అత్తగారు దిగడింది.

వనజకు రేవతి బోధ చేస్తూ వచ్చింది మూడు నెలలపాటు.

"ఒక్కసారి అనుభవించి చూడు. లోకంలో ప్రతీ ప్రాణీ దాని కోసం ఎందుకు వెంపర్లాడుతుందో తెలిసి వస్తుంది"

"వద్దు బాబూ, పెళ్ళయ్యాకే చూసుకోవచ్చు."

"పెళ్ళయ్యాక ఎలాగూ వుంటుంది, ముందు ప్రివ్యూ చూడడంలోనే ఉంది మజా. జన్మంతా తలచుకుని మురిసిపోవచ్చు. కాబోయే మొగుడే కదా! భయం దేనికి?"

"పెళ్ళయ్యేలోపల అతనికేదైనా అవుతే?"

"ఇదేం సినిమా అనుకున్నావా? కదుపు చేసి, యుద్ధంలో మిస్సయిపోతే ఇంకోణ్ణి పెళ్ళి చేసుకు న్నాక పదహారో రీల్లో మళ్ళీ ప్రత్యక్షమవడానికి. నిజ జీవితంలో ఇంత డ్రామా ఉండదు"

"నేనొప్పుకున్నా ఎలా కుదురుతుంది?"

"అలా అడుగు చెప్తాను... అతను వచ్చే టైములో సుభద్రమ్మ గారింట్లో తెల్లవారు ఝామున పెళ్ళి ఉంది కదా. ముందురోజు రాత్రే వెళ్ళాలి. మీ నాన్నగారు ఎలాగూ రారు. ఇంట్లోనే ఉండిపో తానంటారు. మీ అమ్మగార్ని మీ అన్నయ్య ఎలాగూ తీసుకెళ్ళాలి. నేనూ ఆయన్తో వెళ్తాను.

మీ నాన్నగారు ఎప్పుడూ వేసుకునే నిద్రమాత్రల్లో ఒకటి ఎక్కువిస్తే సరి. కదలకుండా నిద్రపోతారు– ముందు గదిలో. నువ్వు మధ్యగదిలో పడుకుని వంటింటి తలుపు తీసి ఉంచు. నేను భాస్కర్‌తో చెప్తాను ప్లానంతా. అతను అర్థరాత్రి వంటింటి గుమ్మంలోంచి వస్తాడు. హాయిగా ఎంజాయ్ చెయ్యండి. తెల్లవారకుండా అతను వెళ్ళిపోతాడు. మేం తిరిగి వచ్చేటప్పటికి పొద్దున్న ఎనిమిదవుతుంది. ఎవరికీ తెలియదు– మీ అన్నయ్యక్కూడా."

"భయంగా ఉంది వదినా... నువ్వు ధైర్యం చెప్తున్నావని ఒప్పుకుంటున్నాను."

ఒప్పుకొంది కానీ అసలు టైము వచ్చేసరికి బెదిరిపోయింది. తనూ పెళ్ళికి వెడతానని బయల్దేరింది. రేవతికి భయం వేసింది. 'ఈ వనజకు కోరిక అంత బలంగా లేనట్టుంది. కానీ భాస్కర్ వచ్చి ప్లానులో మార్పు తెలియకుండా వంటింటి తలుపు తోసుకొచ్చేస్తే? అల్లరయిపోదూ. తనైనా ఉండిపోయి అతనికి నచ్చచెప్పి పంపించేయాలి' మావగారికి తోడుగా తను ఉంటానని చెప్పి రేవతి ఉండిపోయింది.

రేవతికి అందరిమీదా కసిగా ఉంది– ఎందుకిలా జరగాలని. తనను తాను సమీక్షించి చూసుకొంది– తను అతిగా ప్రవర్తిస్తోందాని.

'తన కోపం వీళ్ళ 'మెంటాలిటీ' మీద; దీని అవసరం గుర్తించకపోవడం మీద. తనకి పెళ్ళవడం ఇంకో ఏడాది ఆలస్యమయినా, భర్త వేరే ఊళ్ళో ఉన్నా తను బాధ పడేది కాదు. పెళ్ళంటూ చేసుకొన్నాక ఆలు మగల మధ్య సంబంధం లేకపోతే ఎలా?

ఓసారి పండక్కి అమ్మగారి ఊరు వెడదామంది– సెపరేటు రూము ఇస్తారుగా అక్కడ. 'డబ్బులేద'న్నాడు. 'ఓ సైడు ఛార్జీలిస్తారుగా' అంది తను. 'మూడు రోజుల భాగ్యానికి వెళ్ళాలా' అన్నాడతను. 'ఏం? మూడు రోజులు ఒకర్నొకరు అంటిపెట్టుకు ఉండచ్చుగా! ఆ ఆనందం కోసం కొద్దిపాటి డబ్బైనా ఖర్చు పెట్టలేరా? ఇటువంటి మనుషులు తనకు తగరు.'

కోపంలోంచి తన మీద తనకే జాలి పుట్టుకొచ్చింది. ఏడ్చింది. నిద్రలోకి జారుకుంది. కల. చక్కటి అవయవ సౌష్టవం కలిగిన ఒక అందగాడు. మగువ మనసెరిగిన వాడు. జీవితంలో శృంగారం కూడా అవసరమని తెలిసినవాడు. స్పందన ఉన్నవాడు. ఆ ఆనందం కోసం, అది పొందడం కోసం తెగించేవాడు. దగ్గరికి వచ్చాడు. ముఖం చూడబోయింది. తెలియలేదు చీకటి.

ఒంటిమీద అతని చేయి పడింది. బలిష్టంగా ఉంది. వేళ్ళ మునివేళ్లు తనలో ప్రకంపనాలు రేపాయి. చెయ్యి పొట్ట మీదకు లాక్కుంది. అతను చెయ్యి ఇంకా పైకి పోనిచ్చాడు.

"వనజా" ఆర్తిగా పిలుపు.

రేవతికి మెలకువ వచ్చింది. కలకాదిది. వచ్చినవాడు భాస్కర్. వనజ అనుకొని తన దరి చేరాడు. కరెంటు పోయింది. వనజ స్థానంలో



తనుంది. ఆపి, యదార్థం చెప్పాలా? తన శరీరం వద్దంది. కలలో మనిషి ముఖం తెలియకపోయినా తన మనస్సు సరిగ్గానే గుర్తించింది– తనకు తగిన మగవాడు భాస్కరే! అవకాశం వదులుకోవడం అవివేకం.'

అతని తల వక్షానికి అదిమింది. ఈ లోపున అతని రెండో చెయ్యి అవస్థ పడుతోంది. శరీరాన్ని కొద్దిగా పైకి లేపి సహకరించింది. అంతలోనే ఆలజడి 'కరెంటు వస్తుందేమో?'

"వనజా" భాస్కరం గొంతులో ఆశ్చర్యం 'వనజ ఇంత సహకరిస్తుందా?'

"ష్" అంటూ రేవతి అతన్ని తొందరపెట్టింది– భాస్కర్ విజృంభించాడు. ఉయ్యాల సయ్యాటలో ఆమె ముఖం గుర్తు తెలిసింది. ఆగిపోయాడు.

"సారీ" అంటూ లేవబోయేడు. "పొరబాటయిపోయింది. మీరు పరాయి..."

"కాదు నీ దాన్నే, నాకు రఘు నీకు వనజ తగినవాళ్ళు కారు."

"అయినా వరస కుదరదు కదా..."

"వరస ఎక్కడిదయ్యా? మీకింకా పెళ్ళి కాలేదు కదా! నేనైతే ఒకరి భార్యను. నీకు ఆ బాదరబందీ కూడా లేదు. అయినా రసపట్టులో చర్చ కూడదని వినలేదా?"

"అయినా నాకేమిటోలా ఉంది. మీరంటే నాకిష్టం లేదని కాదు. ఎబ్బెట్టుగా ఉంది' అంటూ లేవబోయాడు భాస్కర్. దానికి రేవతి సహకరించలేదు. భాస్కర్ విచక్షణాజ్ఞానం, తర్కం అన్నీ మర్చిపోయాడు. ప్రకృతీ, పురుషుడూలా క్రీడించారు వారిద్దరూ. నోరుతెరిచిన తర్వాత భాస్కర్ అన్నది,

"మా ఫ్రెండు తన రూము నా కోసం మధ్యాహ్నం ఖాళీగా ఉంచుతానన్నాడు. నువ్వు వస్తావు కదూ!" అని.

గొంతు గద్గదమై, కళ్ళ వెంబడి నీళ్ళు కారుతున్న రేవతి ఏం సమాధానం చెప్పగలదు? సరేనని తలూపింది.

మర్నాడు మధ్యాహ్నం కుట్టు పని నేర్చుకోడానికని చెప్పి భాస్కర్ చెప్పిన చోటుకెళ్ళిన మనిషి వారం రోజుల పాటు అతనితోనే ఉండిపోయింది– సర్వం మరచి. భాస్కర్ ఈలోపునే నిర్ణయానికి వచ్చేశాడు– "నాకు తగిన జోడివి నీవే. మనిద్దరం బరోడా వెళ్ళిపోదాం. పెళ్ళి చేసేసుకొందాం. మీ వాళ్ళు ఉరేసుకొని చావనీ. కోర్టుకెళ్ళే ధైర్యం, స్తోమత లేవు వాళ్ళకి. ఓ ఆర్నెల్లు పోయాక డైవోర్సు కాగితాలు, ఓ పాతిక వేలు పంపుతాం. నోర్మూసుకుని సంతకం చేస్తాడు. ఇంకో పెళ్ళి చేసుకుని దాన్ని మాడ్చి చంపమను" అన్నాడు.

రేవతికి వెర్రి ఆనందం కలిగింది. కసితీరా భాస్కర్ని కౌగలించుకుని తనివితీరా ముద్దాడింది.

ఇదే రేవతి కథ. మళ్ళీ ఆర్నెల్లకొచ్చేసరికి రమ కనబడింది. ◆